# 8. కంప్యూటర్ లో తెలుగు ఉపయోగించుట

మనం కంప్యూటర్‌లో తెలుగును వాడటానికి చాలా సాఫ్ట్‌వేర్‌లు వచ్చాయి. అందులో ఐ-లీప్, లీప్ ఆఫీస్, తెలుగు ఉపకరణాలు అను ఫాంట్స్, శ్రీలిపి మొదలగునవి. ఇవే కాకుండా విండోస్ ఎక్స్ పి లో నేరుగా తెలుగులో చేసుకొనే సదుపాయం కల్పించబడినది.

ms word, excell సాధారణంగా అన్నిచోట్ల అన్ని కంప్యూటర్లలో సులభంగా అందుబాటులో ఉంటాయి. కాని పైన చెప్పిన సాఫ్ట్‌వేర్‌లు అన్ని చోట్ల, అందరి వద్ద అందుబాటులో ఉండవు. మనం పైన చెప్పిన ఏదయిన అప్లికేషన్ లో తెలుగులో టైపు చేసుకొని మరొక ఆఫీసులో గాని, మరొక చోట చూడాలంటే లేదా ప్రింటు చేసుకోవాలంటే సాధ్యంకాదు. మనం ఉపయోగించిన అప్లికేషన్ సిడి తీసుకుని ఆ కంప్యూటర్లో ఇన్‌స్టాల్ చేసుకుంటే మనం చేసిన డాక్యుమెంటు చూడగలం, లేదా ప్రింటు చేసుకోగలం. ఇదంతా చాలా ఇబ్బంది కలిగించే వ్యవహారం.

దీనికి ఒక సులభమార్గం ఉన్నది. అది ఏమిటంటే ఐ-లీప్ లో లేదా లీప్ ఆఫీస్ లో టైపు చేసుకొని word, excell లేదా ఇతర అప్లికేషన్‌లో పేస్ట్ చేసుకొని ఉంచుకోవాలి. దీనితో పాటు మనం ఉపయోగించిన ఫాంట్లు కూడా తీసుకుని వెళ్ళి మనం ఏ కంప్యూటర్లో చూడాలనుకుంటామో అందులో ఈ ఫాంట్లు c:/windows/fonts అనే ఫోల్డర్లో కాపి చేసుకోవాలి. అపుడు మనం చేసిన డాక్యుమెంటు తెలుగులో చూడగలం.

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ వినియోగంలోకి వచ్చాక, విండోస్‌లో పనిచేసేందుకు వీలైన లీప్ సాఫ్ట్‌వేర్‌ను సి-డాక్ సంస్థ రూపొందించింది. 13 భారతీయ భాషల్లో వాడుకొనేలా ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించారు. భారతీయ భాషలలో అన్ని లిపులకు ఉపయోగపడే ఇన్‌స్క్రిప్ట్ కీబోర్డ్ ఉంది. వివిధ భాషలలో వినియోగంలో ఉన్న టైప్ రైటర్ కీబోర్డ్‌లన్నీ ఇందులో వాడుకోవచ్చు. ఆంగ్ల అక్షరాలను టైప్ చేస్తూ భారతీయ భాషా అక్షరాలను పొందే ఫొనెటిక్ కీబోర్డ్‌లు కూడా ఉన్నాయి. లీప్ సాఫ్ట్‌వేర్‌లలో ఐలీప్, లీప్ ఆఫీస్, ఐ.ఎస్.ఎమ్ (ఇస్ఫాక్ స్క్రిప్ట్ మేనేజర్), పబ్లిషర్ మొదలైన ప్రాడక్ట్స్ ఉన్నాయి. వీటిలో ఐ-లీప్ అనేది వ్యక్తిగత అవసరాలకు వాడేవారి కోసం, లీప్ ఆఫీస్ అనేది ఆఫీస్‌లలో వాడేవారికోసం, ఐ.ఎస్.ఎం. అనేది ఈ లీప్‌లో ఉండే వివిధ భాషల ఫాంట్స్ పేజ్ మేకర్, మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌లాంటి సాఫ్ట్‌వేర్‌లలో వాడటం కోసం తయారు చేశారు. పబ్లిషర్ అనేది డిటిపి పెద్ద ఎత్తున చేసే సంస్థలకోసం క్లిప్‌ఆర్ట్‌లతో సహా రూపొందించారు.

## 8.1. లీప్ ఆఫీస్ మరియు ఐ-లీప్

ఐ-లీప్ సాఫ్ట్‌వేర్ తెలుగులో మాత్రమే వాడుకోడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్ డాట్‌కామ్ (http:\\www.aponline.gov.in) వెబ్‌సైట్ నుంచి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అన్ని భాషలలో కావాలనుకొంటే ఐ-లీప్ సి.డి. కొనుక్కోవాలి. అలాగే, లీప్ ఆఫీస్, పబ్లిషర్ సాఫ్ట్‌వేర్‌లు కావాలన్నా ఆయా సి.డి.లు కొనుక్కోవాలి. సి.డి.లో ఉన్న సాఫ్ట్‌వేర్‌లను ఇన్‌స్టాల్ చేయగానే ఆయా సాఫ్ట్‌వేర్‌ల ఐకాన్స్ మన కంప్యూటర్ డెస్క్‌టాప్ మీద ఏర్పడతాయి.

ఐ-లీప్, లీప్‌లలో కీబోర్డ్ ఆప్షన్స్‌లో ఇన్‌స్క్రిప్ట్ కీబోర్డ్‌తో బాటు ఇంగ్లీషు ఫొనెటిక్ కీబోర్డు, తెలుగు టైప్ రైటర్-1, టైప్ రైటర్-2, అనే ఆప్షన్స్ ఉంటాయి. మనం ఎంచుకున్న కీ బోర్డ్‌ను స్క్రీన్ మీద చూసుకోవచ్చు.

టూల్ బార్ లోని కీబోర్డ్ గుర్తుపై క్లిక్ చేస్తే కీబోర్డ్ స్క్రీన్ మీద కనిపిస్తుంది. కమాండ్స్ అన్నీ ఇంగ్లీషులోనే ఉంటాయి. మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌లోని వర్డ్‌లో వుండే సౌకర్యాలన్నీ ఇందులో ఉంటాయి. అలాగే, పేజ్ మేకర్‌లో వున్న ఫ్రేమ్ వంటి కొన్ని సౌకర్యాలు కూడా ఇందులో ఉన్నాయి. లీప్ సాఫ్ట్‌వేర్‌ను వాడేటప్పుడు భాషలను ఆయా భాషల టైప్ రైటర్ కీబోర్డ్‌లనూ వాడవచ్చు. లేదా ఇన్‌స్క్రిప్ట్ కీబోర్డ్ నైనా వాడొచ్చు.

**ఐ-లీప్ లో మెనూలు**




చిత్రం. లీప్ ఆఫీస్ మెనూబార్

**(అ) ఫైల్ మెనూ:** దీనిలో న్యూ, ఓపెన్, సేవ్, సేవ్ యాజ్, రివర్ట్, పేజ్ ప్రాపర్టీస్, టార్గెట్ ప్రింటర్, ప్రింట్(Ctrl+P), ఎక్స్పోర్ట్ (ctrl+x), సెండ్ మెయిల్, ఎగ్జిట్ అనే ఆప్షన్స్ ఉన్నాయి.

**(ఆ) ఎడిట్ మెనూ:** దీనిలో అన్ డు (ctrl+z), కట్ (ctrl+x), కాపీ (ctrl+c), పేస్ట్ (ctrl+v), పేస్ట్ స్పెషల్ (ctrl+Ins), టెక్స్ట్ (ctrl+Sh+T), ఫ్రేమ్ (ctrl+Space), క్లియర్ (del), డిలీట్ పేజస్, సెలక్ట్ ఆల్ (ctrl+A), గోటు (ctrl+G), ఫైండ్ అండ్ రీప్లేస్(F3) అనే ఆప్షన్స్ ఉన్నాయి.

**(ఇ) వ్యూ మెనూ:** ఇందులో నార్మల్ (Shift+Alt+C), పేజ్ లే అవుట్ (Shift+Alt+F), పేజ్ ప్రివ్యూ విండో, ఆన్ స్క్రీన్ కీబోర్డ్ (Shift+Alt+K), బెలూన్ హెల్ప్ అండ్ టిప్స్, టూల్ బార్స్ - (స్టాండర్డ్ టూల్ బార్, ప్రాపర్టీస్ బార్, రూలర్స్), జూమ్, షోటాబ్స్ (Shift+Alt+N), హైడ్ టెక్స్ట్ (Shift+Alt+T), హైడ్ గ్రాఫిక్స్ (Shift+Alt+G), రీఫ్రెష్ పేజ్(F12) అనే ఆప్షన్స్ ఉన్నాయి.

(ఈ) ఇన్‌సర్ట్ మెనూ: ఇందులో షేప్స్, క్లిప్‌ఆర్ట్, ఫైల్ (Shift+Alt+Ins), పేజస్ (Ctrl+Sh+Ins), అనే ఆప్షన్స్ ఉన్నాయి.




చిత్రం. ఇన్సర్ట్ మెనూ

(ఉ) టెక్స్ట్ మెనూ: కారెక్టర్ (Ctrl+Sh+C), పేరాగ్రాఫ్ (Ctrl+Sh+P),టాబ్స్ (Ctrl+Sh+D), స్టైల్ (Ctrl+Sh+S), డిఫైన్ స్టైల్స్ అనే ఆప్షన్స్ ఉన్నాయి.




చిత్రం. టెక్ట్స్ మెనూ

(ఊ) లే అవుట్ మెనూః ఓవర్‌లే మాస్టార్ పేజెస్, సెండ్ టు ఫ్రంట్ (Ctrl+Sh+F), సెండ్ టు బ్యాక్(Ctrl+Sh+G), ఎలైన్ ఫ్రేమ్స్, సైజ్ ఫ్రేమ్స్, మేక్ కాలమ్స్(Ctrl+Sh+K), లాక్ గైడ్స్(Ctrl+Sh+L), గైడ్స్ విజిబుల్ (Ctrl+Sh+V), రిమూవ్ గైడ్స్, స్నాప్ టు గైడ్స్, స్నాప్ టు మార్జిన్స్, స్నాప్ టు రూలర్ డివిజన్స్, మెజర్మెంట్ యూనిట్స్ (ఇంచెస్, మిల్లీమీటర్స్, పాయింట్స్,పికాస్, సిసెరీస్) అనే ఆప్షన్స్ ఉన్నాయి.




చిత్రం. లేఅవుట్ మెనూ

**(ఎ) టూల్స్ మెనూః** ఇందులో స్పెల్ చెక్, కీబోర్డ్ షార్ట్ కట్స్, హైఫనేషన్, ట్రాన్స్లిటరేట్(**లిప్యంతరీకరణ చేసి**), పేస్ట్ ఇండియన్ టెక్ట్స్ ఫ్రం అదర్ అప్లికేషన్స్, ఇంగ్లీష్ న్యూమరల్స్, ఇండియన్ లాంగ్వేజ్ న్యూమరల్స్, ఫారమ్ పేరాగ్రాఫ్, ఆప్షన్స్ అనే ఆప్షన్స్ ఉన్నాయి.




చిత్రం. టూల్స్ మెనూ

**(ఏ) హెల్ప్ మెనూః** ఇందులో యూజింగ్ హెల్ప్, వాట్ ఈజ్ దిస్(Sh+F1) హెల్ప్ టాపిక్స్ (F1) క్లిక్ టూర్, ట్యుటోరియల్స్ - ఇంట్రడక్షన్, ఫొనెటిక్ ఇంగ్లీష్, తెలుగు, టిప్స్, ఎబౌట్ అనే ఆప్షన్స్ ఉన్నాయి.



చిత్రం. హెల్ప్ మెనూ



చిత్రం. కీబోర్డ్ ఎంచుకొనే మెనూ



చిత్రం. భాషల పేర్లున్న మెనూ

స్క్రీన్ కిందిభాగంలో స్టేటస్ బార్‌లో లాంగ్వేజ్ బటన్ క్లిక్ చేస్తే వరుసగా భాషలపేర్లున్న మెనూ వస్తుంది. కీబోర్డ్‌ను మార్చుకునేలా ఆయాభాషలకు వున్న కీబోర్డ్‌ల ఆప్షన్ ఉంటుంది. కావలసిన భాషను, కీబోర్డ్ ను సెలక్ట్ చేసుకొన్న తర్వాత కర్సర్‌ను డాక్యుమెంట్‌లో ఉంచి టెక్స్ట్ టైప్ చేయాలి. ఇంగ్లీషుకు మనం ఎంచుకున్న భాషకు మధ్యమధ్య మారేందుకు డిఫాల్ట్ స్క్రోల్ లాక్‌ను ఉపయోగించవచ్చు. ఇంగ్లీషు ఇతర భాషల టెక్స్ట్ ఎడిటింగ్‌కు టాగిల్ కీ (Toggle key) ఏర్పాటు చేసుకోవచ్చు. Num Lock గాని, Caps lock గాని, Scroll lock గాని టాగిల్ కీగా మనం ఏర్పాటు చేసుకోవచ్చు. లీప్‌ను వాడి ఒకభాష లిపిలో తయారుచేసిన టెక్స్ట్‌ను, వేరే లిపిలోకి మార్చడానికి ఆ టెక్స్ట్‌ను సెలెక్ట్ చేసి టూల్ బార్‌లో ట్రాన్స్ లిటరేట్‌పై క్లిక్ చేయాలి. ఆ డైలాగ్ బాక్స్‌లో మనం ఎంచుకున్న భాషలోకి లిపి మారుతుంది.

ఇక టెక్స్ట్ అలైన్‌మెంట్ విషయానికొస్తే, అన్ని విండోస్ సాఫ్ట్‌వేర్‌లలో అందుబాటులో ఉన్న లెఫ్ట్, రైట్, సెంటర్, జస్టిఫై అలైన్ మెంట్స్ కాక అదనంగా ఫోర్స్ జస్టిఫై అనే సౌకర్యం కూడా ఇందులో ఉంది.

ఐ-లీప్‌లో టైప్ చేసిన డేటాను కాపీచేసి వర్డ్‌లో వాడుకోవాలంటే, ఫాంట్ మెనూలో బైలింగ్వల్ అనే ఫాంట్‌ను ఎంచుకోవాలి. వర్డ్‌లో ఆటో కరెక్ట్‌లో మెనూకు వెళ్ళి, మిగతా ఆప్షన్లు స్విచ్ ఆఫ్ చేయాలి. కాప్స్‌లాక్ తో స్క్రిప్ట్ కీని ఆన్ చేసుకొని ఈసెట్టింగ్స్ పూర్తయ్యాక లీప్‌తో టైప్ చేసిన డేటాను క్లిప్ బోర్డ్‌లోకి కాపీ చేసి, తర్వాత వర్డ్ లోకి పేస్ట్ చేసి వాడుకోవచ్చు.

మరిన్ని విశేషాలు తెలుసుకోవడానికి andhrapradesh.com నుంచి ఐలీప్‌ను డౌన్‌లోడ్ చేసి ఆరంభించడం మంచిది. ఇందులో హెల్ప్, టూల్‌లను ముందుగా చూడటం ఎంతో లాభదాయకం.
ఐలీప్ ను వాడి ఇ-మెయిల్స్ పంపడం :

ముందుగా, మనం ఇ-మెయిల్ ద్వారా పంపాల్సిన డాక్యుమెంట్ ను తయారుచేసుకొని సేవ్ చేసుకోవాలి. ఆ తర్వాత ఫైల్ మెనూ నుంచి సెండ్ మెయిల్ సెలక్ట్ చేసుకోవాలి. అప్పుడు వివిధ ఆప్షన్స్ వస్తాయి. మెయిల్స్‌కు అటాచ్ మెంట్‌గా మన ఐ-లీప్ డాక్యుమెంట్‌ను పంపిస్తుంది. ఐతే ఎవరికయితే ఇ-మెయిల్ పంపుతున్నామో వారి కంప్యూటర్‌లో ఐ-లీప్ లేదా లీప్ ఆఫీస్ సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాల్ అయి ఉంటేనే మనం పంపిన డాక్యుమెంట్‌ను వారు డౌన్లోడ్ చేసుకోగలరు. అయితే మనం మన డాక్యుమెంట్‌ను html,jpeg,bmp ఫార్మాట్‌లలోనూ పంపవచ్చు. దీన్ని అందుకోడానికి ఎలాటి ఫాంట్స్ అక్కర్లేదు.



చిత్రం. మెయిల్ ఫార్మాట్ ను ఎంచుకోవడం

మనం ఏ ఫార్మాట్‌లో మెయిల్ పంపాలో నిశ్చయించాక, అవతలి వారి వద్ద ఆయా ఫాంట్స్ లేదా ఐలీప్ సాఫ్ట్‌వేర్ ఉండాలని ఒక హెచ్చరికతో డైలాగ్ బాక్స్ వస్తుంది. ఇపుడు yes పైన క్లిక్ చేయాలి. అపుడు మన పీసీలో ఉన్న డీఫాల్ట్ ఇమెయిల్ క్లయింట్ సాఫ్ట్‌వేర్‌ను ఆన్ చేసి దాని తాలూకు మెసేజి కంపోజింగ్ విండోను తెరపైకి తెస్తుంది. ఇపుడు మనం ఎవరికి మెయిల్ పంపాలనుకుంటున్నామో, వారి అడ్రసును టైప్ చేసి send ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అంతే. మెయిల్ దాని గమ్యాన్ని చేరిపోతుంది.

ఐ లీప్ లో అనేక రకాలయిన కీ బోర్డులు ఉన్నప్పటికి ఫోనెటిక్ కీబోర్డు ద్వారా సులభంగా documents తయారు చేయవచ్చు. ఐతే ఫోనెటిక్ కీ బోర్డు వాడుతున్నప్పుడు కొన్ని మెళకువలు, పద్ధతులు పాటించాలి. ఉదాహరణకు పొల్లుతో ఒక అక్షరాన్ని ముగించాలంటే x అనే అక్షరాన్ని తప్పని సరిగా వాడాలి. అలాగే ఒక అక్షరం సంపూర్ణంగా ఉండాలంటే అనే a అక్షరాన్ని తప్పని సరిగా కలపాలి. సున్న కావాలంటే రెండు సార్లు m టైప్ చేయాలి.

అలవాటు చేసుకోవడానికి వీలుగా కొన్ని అభ్యాసములను యివ్వడం జరిగింది. వీటిని అభ్యాసము చేసిన కొద్ది దినములలోనే సులభంగా తెలుగులో టైప్ చేసుకోవచ్చు.

***